Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 140 | wednesday : 14.05.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :140 | బుధవారం : 14.05.2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి సెల్ : 9440815774

# ఆపరేషన్ సిందూర్..
# పాక్‌కు లక్ష్మణ రేఖ



## 'భారత్ మాతాకీ జై'.. శత్రువుల వెన్నులో వణుకు పుట్టించింది
## వీర సైనికులందరికీ సెల్యూట్ చేస్తున్నా
## త్రివిధ దళాలు పాక్ సైన్యాన్ని మట్టికరిపించాయి
## అణు బెదిరింపులనూ అపహాస్యం చేశాయి
## మరోసారి పాక్ దాడికి యత్నిస్తే వినాశనమే!

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అదంపూర్**

భారత్ మాతాకీజై.. అనే నినాదం శత్రువుల చెవుల్లోనూ మార్మోగిందని, వారి వెన్నులో వణుకు పుట్టించిందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్‌కు స్పష్టమైన 'లక్ష్మణ రేఖ'ను గీశామన్నారు. "భారతదేశం తన భద్రతా దళాలకు ఎప్పటికీ రుణపడి ఉంటుంది. మన దేశం కోసం వారు చేస్తున్న త్యాగాలు ఎనలేనివి" అని పేర్కొన్నారు. మంగళవారం మోదీ పంజాబ్‌లోని అదంపూర్ వైమానిక స్థావరాన్ని సందర్శించారు. ఇది భారత్‌లోని రెండో అతిపెద్ద ఎయిర్‌బేస్. ఆపరేషన్ సిందూర్, భారత్-పాక్ కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ఆయన పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. పాకిస్థాన్ బలగాలు లక్ష్యంగా చేసుకోవాలని యత్నించిన వాటిలో అదంపూర్ వైమానిక స్థావరం కూడా ఉండడం గమనార్హం. అంతేకాదు.. తాము ఈ స్థావరాన్ని ధ్వంసం చేశామని, ఎస్400 రక్షణ వ్యవస్థను కూడా నాశనం చేశామని పాక్ అబద్ధాలు ప్రచారం చేస్తోంది. ఈ నేపథ్యంలో పాక్ సరిహద్దుకు 100 కిలోమీటర్ల దూరంలోని అదంపూర్ వైమానిక స్థావరానికి ప్రధాని మోదీ వెళ్లి, భద్రతా బలగాలతో మాట్లాడడం విశేషం. 'భారత్ మాతా కీ జై' అంటూ మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. "ఉగ్రవాదాన్ని అంతం చేయాలని మన సైన్యం శపథం చేసింది. మన బలగాలు చూపిన శక్తిసామర్థ్యాలను ఎంత ప్రశంసించినా తక్కువే. అణు బెదిరింపులను కూడా అపహాస్యం చేశాయి. భారతదేశ శక్తిసామర్థ్యాలు చూసి నా జీవితం ధన్యమైంది. యుద్ధక్షేత్రంలోనూ భారత్ మాతా కీ జై నినాదం చేశాం.ఆకాశం నుంచి పాతాళం వరకు ఆ నినాదం మార్మోగింది. ఈ గడ్డపై నుంచి వీర సైనికులందరికీ సెల్యూట్ చేస్తున్నా. మీ పరాక్రమంతో ఆపరేషన్ సిందూర్ నినాదం ప్రపంచమంతా మార్మోగుతోంది. ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టడం మన సంప్రదాయం, విధానం. మన అక్కాచెల్లెళ్ల నుదుటి సిందూరం తుడిచినవాడి నట్టింట్లోకి వెళ్లి నాశనం చేశాం. మీరు చరిత్ర సృష్టించారు. నేను మీ ఆశీస్సుల కోసం వచ్చా"అని మోదీ ఉద్వేగంగా చెప్పారు.

**భారత్‌పై కుట్రలు చేస్తే.. విధ్వంసమే**

"మన త్రివిధ దళాలు పాక్ సైన్యాన్ని మట్టికరిపించాయి. భారత్‌పై పన్నాగాలు పన్నితే తమ విధ్వంసాన్ని కొనితెచ్చుకోవడమేనని ఉగ్రగురువులు గ్రహించారు. మన సైనిక శక్తి పాక్‌కు నిద్రపట్టనివ్వడం లేదు. ఆపరేషన్ సిందూర్ విషయంలో మానవ వనరుల శక్తి, యంత్రాలు, త్రివిధ దళాల మధ్య సమన్వయం అద్భుతం. మనం ఉగ్రస్థావరాలను లక్ష్యంగా చేసుకుంటే.. పాక్ వాటిని కాపాడేందుకు పౌర విమానాలను పణంగా పెట్టింది. అమాయకుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టివేసింది. అలాంటి పరిస్థితుల్లో దాడులు ఎంత కష్టమో నాకు తెలుసు. కానీ, మీరు అత్యంత కచ్చితంగా, పౌర విమానాలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా.. కేవలం ఉగ్ర శిబిరాలపైనే అత్యంత కచ్చితత్వంతో దాడులు చేశారు. మీరు చేసిన అద్భుతాన్ని చూసి నేను గర్వపడుతున్నా. భారత్ ఎప్పుడూ శాంతినే కోరుకుంటుంది. కానీ, దాడి జరిగితే శత్రువును తుదముట్టిస్తుంది. మరోసారి దాడికి ప్రయత్నిస్తే వినాశనమే" అని మోదీ హెచ్చరించారు.

**పాక్ తప్పుడు ప్రచారానికి చెక్**

"ఈ ఉదయం నేను అదంపూర్ ఎయిర్‌బేస్‌కు వెళ్లాను. అక్కడ మన పోరాటయోధులను కలిశా" అని ప్రధాని 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. వారితో దిగిన చిత్రాలను, వీడియోలను షేర్ చేశారు. అక్కడ గంటన్నరకు పైగా గడిపారు. ఆ సమయంలో మోదీ త్రిశూల్ లోగోతో కూడిన పశ్చిమ ఎయిర్ కమాండ్ టోపీని ధరించారు. ప్రధాని మోదీ షేర్ చేసిన చిత్రాల్లో చెక్కు చెదరకుండా ఉన్న ఎస్-400 రక్షణ వ్యవస్థ కనిపించింది. దీంతో, అదంపూర్‌లోని ఎస్-400 స్థావరాన్ని ధ్వంసం చేశామన్న పాక్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టినట్లైంది. ఎస్-400 రక్షణ వ్యవస్థ ముందు నిల్చొని ప్రసంగించడం ద్వారా పాక్ చెప్పేవన్నీ అబద్ధాలేనని మోదీ ప్రపంచానికి తెలిసేలా చేశారు.

**భారత్‌కు ప్రతిష్ఠాత్మక స్థావరం!**

అందపూర్ వైమానిక స్థావరం.. పంజాబ్‌లోని జలంధర్, హోషియార్‌పూర్ మధ్య ఉంది. ఇది పాకిస్థాన్ సరిహద్దుకు 100 కిలోమీటర్లలోపే ఉంటుంది. భారత వాయుసేన (ఐఏఎఫ్)కు ఇది రెండో అతిపెద్ద ఎయిర్‌బేస్. ఇక్కడ 'బ్లాక్ ఆర్చర్స్'గా పేర్కొనే ఐఏఎఫ్ 47వ స్క్వాడ్రన్ ఉంటుంది. దీంతో పాటు 'తొలి సూపర్‌సోనిక్స్'గా పేర్కొనే 28వ స్క్వాడ్రన్ కూడా ఉంటుంది. ఈ స్క్వాడ్రన్‌లో సుఖోయ్-30ఎంకేఐ విమానాలు ఉంటాయి. 75 ఏళ్ల కిందట ఏర్పాటైన ఈ ఎయిర్‌బేస్ భారత్‌కు అత్యంత కీలకం, వ్యూహాత్మకం కూడా. ఈ స్థావరంపై పాక్ ఎప్పుడూ కన్నేసి ఉంచుతుంది. 1965, 1971, కార్గిల్ యుద్ధం.. ఇలా పలుమార్లు పాకిస్థాన్ బలగాలు అదంపూర్‌ఎయిర్‌బేస్‌పై దాడులకు ప్రయత్నించి, విఫలమయ్యాయి. ఈ నెల 9, 10 తేదీల్లో పాక్ ఈ స్థావరాన్ని లక్ష్యంగా చేసుకొని ఆరు క్షిపణులను ప్రయోగించగా.. ఎయిర్‌బేస్‌కు 7 కి.మీ. దూరంలోనే మన గగనతల రక్షణ వ్యవస్థ వాటిని కూల్చివేసింది.



# రాబోయే రోజుల్లో భారాస విస్తృత పోరాటాలు

**కాంగ్రెస్ ప్రభుత్వంపై వరుస పోరాటాలకు సిద్ధం కావాలి**

**భారాస శ్రేణులకు ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు**


**రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేలా పార్టీ కార్యాచరణ**

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

కాంగ్రెస్ ప్రభుత్వంపై వరుస పోరాటాలకు సిద్ధం కావాలని భారాస శ్రేణులకు ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపునిచ్చారు. రైతుల ఆత్మహత్యలు, వారి సమస్యల పరిష్కారంపై రాబోయే రోజుల్లో భారాస విస్తృత పోరాటాలు చేస్తుందని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నేతలతో కేటీఆర్ హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతు భరోసా చెల్లింపులు సక్రమంగా జరగకపోవడం, ధాన్యం కొనుగోళ్లలో చూపిస్తున్న నిర్లక్ష్యంపై, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేలా పార్టీ కార్యాచరణ ఉండబోతోందన్నారు. నిరుద్యోగులకు మాట ఇచ్చినట్టుగా నోటిఫికేషన్లు ఇవ్వకపోవడంతో పాటు ఇటీవల - మిగతా3లో

# రాష్ట్ర ఆదాయం పెరిగేలా చూడాలి

- ఈ ఏడాది రూ.1.34 లక్ష కోట్ల ఆదాయం లక్ష్యంగా పని చేయాలి
- అంతర్జాతీయంగా ఎర్రచందనం విక్రయాలకు కమిటీ ఏర్పాటు
- ఆదాయార్జన శాఖల సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

రాష్ట్ర ఆదాయం మరింతగా పెంచేందుకు ఉన్న అనుకూలతలు, వేగంగా వద్ధి చెందడానికి గల అవకాశాలపై ఆదాయార్జన శాఖలన్నీ లోతైన అధ్యయనం చేయాలని... అంతిమంగా రాష్ట్ర ఆదాయం భారీఎత్తున పెరిగేలా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. గడిచిన 30 ఏళ్ల ఆదాయ ఫలితాలను పరిశీలించి భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ సొంత ఆదాయం పెంచుకునేందుకు ఎలక్ట్రానిక్స్, ఐటీ, సేవల రంగాలు ఎక్కువగా దోహదం చేస్తాయని ముఖ్యమంత్రి అన్నారు. మంగళవారం సచివాలయంలో ఆదాయార్జన శాఖలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సమీక్షలో శాఖల వారీ పురోగతిపై చర్చించారు. మరోవైపు బంగారం అత్యధికంగా కొనుగోలు చేస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే - మిగతా3లో

**ఎన్నో అద్భుతమైన జ్ఞాపకాలతో వెళ్తున్నా..**

నూతన సీజేఐ జస్టిస్ గవాయ్ పట్ల సంపూర్ణ విశ్వాసం ఉంది

సుప్రీంకోర్టు విలువలు, ప్రాథమిక హక్కులు, రాజ్యాంగ సూత్రాలను పరిరక్షిస్తారు: చీఫ్ జస్టిస్ ఖన్నా

ఘనంగా వీడ్కోలు



**బంగ్లాలో అవామీలీగ్ పార్టీ నిషేధంపై**

# భారత్ ఆందోళన

వివరాలు 2లో..

# 'దేశంలో ఎక్కడా ఇలాంటి పథకం లేదు'

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- స్వయం ఉపాధి అవకాశాన్ని ఎంచుకొని ఎదగడానికి రాజీవ్ యువ వికాసం పథకం వరం



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, భద్రాద్రి కొత్తగూడెం**

రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువకులు వాళ్ల కాళ్ళ మీద వాళ్ళు నిలబడేందుకు స్వయం ఉపాధి అవకాశాన్ని ఎంచుకొని ఎదగడానికి రాజీవ్ యువ వికాసం పథకం వరం లాంటిదన్నారు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారం టేకులపల్లి మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.. ఈ మేరకు మాట్లాడారు. 'పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఎలాంటి భృతి, ఉద్యోగ అవకాశాలు కల్పించలేదు. తెలంగాణ రాష్ట్ర యువత నిరాశా నిస్పృహల్లో పది ఏండ్లు గడిపింది. - మిగతా3లో

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక



# పిడుగుపాటుతో పాడిఆవు మృతి

## రైతుతీవ్ర ఆందోళనకు గురి



**కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే13**

చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం గడ్డం వారి పల్లి పంచాయతీ ఉప్పు వడ్డిపల్లిలో మంగళవారం సాయంత్రం పిడుగు పడి ఆవు మృతి చెందింది. గ్రామానికి చెందిన పాడిరైతు నీరుగట్టు చంగయ్య. తన పాడి అవును ఇంటి ముందర చెట్టు వద్ద ఉంచగా పిడుగు పడటంతో ఆవు మృతి చెందింది. రూ 80000 విలువ గలి గిన పాడిఆవుమృతి చెందడంతో రైతు తీవ్ర ఆవేదనకు లోనయ్యాడు పాడి ఆవు పై రైతు జీవనం సాగిస్తున్నారు.ఇదే సమయంలో చెట్టు కింద ఉన్న అదే గ్రామానికి చెందిన బాలుడు చెట్టు కింద ఉండడంతో పిడుగుపాటు శబ్దానికి ముక్కు చెవిలో నుంచి రక్తం రావడంతో కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు.

# హ్యాండ్ బోర్లకు మరమ్మత్తులు



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే13:**

శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు 32వ వార్డు లోని హ్యాండ్ బోర్లు దర్గామిట్ట జడ్పీ బాయ్స్ హై స్కూల్ ఆపోజిట్ బస్టాండు బాలాజీ లైన్ నాలుగు ప్రాంతాల్లో నాలుగు బోర్లు మరమ్మత్తులు చేపట్టిన మున్సిపల్ ఇంజనీ రింగ్ సిబ్బంది. ఈ కార్యక్రమంలో 32వ వార్డు ఇంచార్జ్ పోలూరు శ్రీనివాసుల రెడ్డి, పాలపర్తి యశ్వంత్, ముని రాజా యాదవ్, షేక్ షాబుద్దీన్, లోకేష్ ఆచారి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గంగమ్మ జాతర ఉత్సవాలు



**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే13:**

పులిచెర్ల శ్రీగంగమ్మ ఆలయంలో మంగళవారం గంగజాతర ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయంలో ఉదయం అమ్మవారికి సహస్ర కలసాభి షేకం నిర్వహించి. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు జరిపారు. మహిళలు అమ్మవారికి పొంగళ్ళు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు రాజ శేఖర్ దీక్షితులు, మల్లేష్ భరద్వాజ్ పూజా కార్యక్రమాలు జరిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాణి, పర్యవేక్షకులు చంద్రశేఖర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ప్రభాకర్, అనిల్ రెడ్డి, రవి ఆచారి భక్తులు పాల్గొన్నారు.

# కోనేరు పునరుద్ధరణ చర్యలకు భూమి పూజ



**చౌడేపల్లి, చిత్తూరుఎక్స్ ప్రెస్, మే13:**

చౌడేపల్లి పరిధిలోని దొరబాబు తోట సమీపాన ఉన్న పురాతన కోనేరు పున రుద్ధరణ పనులకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ పురాతన ఆలయాలు కోనేరులను కాపాడటం మన బాధ్యతగా స్వీకరించాలని, ఇలాంటి పురాతన కట్టడాలను పునరుద్ధరించే ప్రక్రియ కొనసాగు తుందని అన్నారు. ఉపాధిహామీ పథకం ద్వారా కోనేరు పునరుద్ధరణ జరుగు తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లీల మాధురి ఉపాధి హామీ పథకం ఏపీఓ చిన్న రెడ్డమ్మ తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, పూల చంద్రమౌళి బాలిరెడ్డి కుమార్ రెడ్డి పవన్ కుమార్ అధికారులు పాల్గొన్నారు.

## తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డిని సన్మానించిన

# టిడిపి యువనాయకుడు సిమ్స్ నరసింహులు



**ఎస్ ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే13:**

తిరుపతి తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డిని నియమించడంతో టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి స్వగృహంలో తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డిని ఎస్ఆర్పురం మండలం బసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన టిడిపి యువనాయకుడు సిమ్స్ నరసింహులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా టిడిపి యువ నాయకుడు సిమ్స్ నరసింహులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుంది అనడానికి ఇదే నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపియువ నాయకుడు రమేష్ టిడిపి నాయకులు పాల్గొన్నారు



## సీబీఎస్ఈ పదవ తరగతి పరీక్షల్లో

# 463 మార్కులు సాధించిన అక్షయ సాయి

**శాంతిపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 13:**

కుప్పం నియోజకవర్గం కుప్పం పట్టణంలో నివాసం ఉంటున్న రామ్ కుమార్ మంజు భార్గవి కుమార్తె అక్షయ సాయి 2024.25 సం. సీబీఎస్ఈ పదవ తరగతి సెకెండ్రి స్కూల్ ఎగ్జామ్ ఫలితాలలో 500కు గాను 463 మార్కుల సాధించింది.

# జాతరకు పటిష్టమైన చర్యలు, సౌకర్యాల ఏర్పాటు

## అమ్మవారి చల్లని దీవెనలు అందరిపై ఉండాలి
## ప్రజలందరికీ ముందస్తు గంగమ్మ జాతర శుభాకాంక్షలు
## మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అమరనాథరెడ్డి



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 13:**

పలమనేరులో ప్రతిష్టాత్మకంగానిర్వహించే శ్రీతిరుపతి గంగమ్మ జాతరకుసంబంధించి ముందస్తు శుభాకాంక్షలను స్థానిక శాసన సభ్యులు అమరనాథరెడ్డి తెలియజేశారు. పట్టణంలోని తన కార్యాలయంలో మంగళవారం స్థానిక టిడిపి నేతలుతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పలమనేరు గంగమ్మ జాతరకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ మరియు దేవాధాయశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లను చేస్తోంద న్నారు. గతంలో జరిగిన పరిణామాలను దృష్టిలో ఉంచుకొని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేలా పటిష్టమైన చర్యలతో పాటు జాగ్రత్తలు పాటించడం జరుగుతుందన్నారు. ఈ జాతరకు పలమనేరు పరిసర ప్రాంత ప్రజలు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ఆ తల్లి కృపకు పాత్రులు కావాలని, అదేవి ధంగా అమ్మవారి చల్లని చూపులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు,సుఖ శాంతులతో హాయిగా ఉండాలని కోరుకున్నా రు. ఈ సమావేశంలో నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, బ్రహ్మయ్య, నాగరాజు, ఖాజా, ప్రతాప్ రెడ్డి, అమరనాథ రెడ్డి, హరిబాబు తదితరులు ఉన్నారు.

# వివాహం ఓ..చట్టబద్ధమైన ఒప్పందం

## డాక్టర్: రమేష్ రెడ్డి



**పీలేరు,చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే13:**

అన్నమయ్య జిల్లా పీలేరు సరైన వయస్సులో వివాహం మంచి దాంపత్యానికి పునాది లాంటిదని డా: రమేష్ రెడ్డి కిశోర్ బాలికలకు హితవు పలికారు. మంగళ వారము జాండ్ల గ్రామంలో నిర్వహించిన "బాల్యవివాహాలు–అనర్థాలు"అంశముపై కిషోర్ బాలికలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో డాక్టర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఇద్దరు వయోజనులైన భాగస్వాములు మధ్య హక్కులు బాధ్యతలను సూచించే చట్టపరమైన ఒప్పందం వివాహమని కానీ నేడు ఆడపిల్లల హానికర ఆలోచనలతో అధికంగా బాల్యవివాహాలు చోటు చేసుకోవడం శ్రేయస్సుకారం కాదని, వీరు కాన్పుకు తట్టుకునే శక్తి లేక, బిడ్డలను పెంచే నైపుణ్యంలేక, నెలలు నిండకనే కాన్పులు, తక్కువ బరువు బిడ్డలు పుట్టడం, మాతా – శిశు మరణాలకి కారణం అవుతారని, కావున ఇది మన సమాజ పురోగమ్మృద్ధికి అవరోధమని,బాల్యవివహాలు వద్దు, చదువు ముందు అని,డా: రమేష్ రెడ్డి మరియు జాండ్ల సర్పంచ్ వై.నీలిమ సంయుక్తంగా కిషోర్ బాలికలకు వివరిం చారు.తరువాత మా గ్రామంలో బాల్యవి వాహాలు జరగకుండా నా వంతు సహకరిస్తానని బాలికలచే పర్యవేక్షకులు ఉమ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వై.నీలిమ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, ఐసిడిఎస్ పర్యవేక్షకులు ఉమా, ఏఎన్ఎంరెడ్డి బి, కృష్ణమ్మ, స్థానిక సచివాలయ మహిళా పోలీసులు భాగ్యలక్ష్మి,రాయల దివ్య, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిబిఎస్ఈ ఫలితాల్లో

# శ్రీసిటీ విద్యా సంస్థల విజయకేతనం




**శ్రీసిటీ, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే13:**

మంగళవారం వెలువడిన సిబిఎస్ఈ పరీక్షా ఫలితాల్లో శ్రీసిటీలోని చిన్మయా, అకార్డ్ విద్యాసంస్థలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి. చిన్మయా విద్యాలయ నుంచి పది పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన 57 మంది విద్యార్థులలో 16 మంది డిస్టింక్షన్, 29 మంది ఫస్ట్ క్లాస్, 12 మంది సెకండ్ క్లాస్ పొందారు. వీరిలో ఎస్.కవినాయ (93%), కె.జోష్నవి (88.8%), ప్రశాంత్ రాజ్ (87.2%) మార్కులతో టాప్ స్కోరర్లుగా నిలిచారు. పన్నెండవ తరగతి పరీక్షలలో 18 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా, ఆరుగురు డిస్టింక్షన్,మిగిలిన వారు ఫస్ట్‌క్లాస్ మార్కులు సాధించారు. వీరిలో కె.లోకేష్, ఎ.లోకేష్ రెడ్డి, ఎస్.చరణ్ వరుసగా93%, 83.4%,82.4% మార్కులతో టాపర్లుగా నిలిచారు. చిన్మయా విద్యాలయకు సంబంధించి వరుసగా 9వ సారి పదవ తరగతి ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ కె.భువనేశ్వరి తెలిపారు. అలాగే పన్నెండు తరగతి పరీక్షలలో ఇది రెండవ బ్యాచ్ కాగా, ఇందులోనూ 100 శాతం ఫలితాలతో అద్భుతమైన ఫలితాలు పాఠశాలకు దక్కిందన్నారు.అకార్డ్ స్కూల్ కు సంబం దించి వరుసగా రెండవ ఏడాది పదవ తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత పొందారు.ఉత్తీర్ణులైన 29 మందిలో 11 మంది డిస్టింక్షన్, 9 మంది ఫస్ట్ క్లాస్, 6 మంది సెకండ్ క్లాస్,ముగ్గురు థర్డ్ క్లాస్ పొందారు. ఆర్.ఏ.ఆమేక 92.6%, కళా త్మిక తులసి 92.4%, తాతా లోహిత 89% మార్కులతో టాపర్లుగా నిలిచారని ప్రిన్సిపాల్ బృందా ప్రకటించారు. మంచి ఫలితాలు సాదించి నందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నా రెడ్డి తన ప్రకటనలో అభినందనలు తెలిపారు.

# శ్రీతిరుపతి గంగమాంబ జాతర సందర్భంగా

## అన్ని రైళ్ళను నిలుపుదల చేయాలని వినతిపత్రం అందించిన
## సాయిమాత సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు జగదీష్ బాబు



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 13:**

బెంగళూరు డివిజనల్ రైల్వే మేనేజర్ అశుతోష్ కుమార్ సింగ్‌కి సాయిమాత సేవ ట్రస్టు కూటమి ప్రభుత్వం తరపున వినతి. దక్షిణ భారత దేశంలోనే ముఖ్య కూడలైన కుప్పంలో అత్యంత వైభవంగా జరిగే శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ అమ్మవారి జాతర సందర్భంగా కుప్పం రైల్వే స్టేషన్‌లో బెంగళూరు నుండి చెన్నై, చెన్నై నుండి బెంగళూరువైపు వెళ్లే అన్ని సూపర్ ఫాస్ట్ మరియు అన్ని రైళ్లను ఒక నిమిషం పాటు ఈనెల 16 నుండి 21వ తేదీవరకు కుప్పం రైల్వే స్టేషన్లో నిలుపుదల చేయాలని కోరుతూ బెంగళూరు డివిజనల్ రైల్వే మేనేజర్ అశుతోష్ కుమార్ సింగ్‌కి సాయిమాత సేవ ట్రస్ట్ వ్యవస్థాపకులు జగదీష్ బాబు మరియు కుప్పం కూటమి ప్రభుత్వం తరపున వినతిపత్రం అందజేయడం జరిగింది.కుప్పం రైల్వే స్టేషన్ దక్షిణ భారతదేశంలోని తమిళనాడు కర్ణాటక మరియు కేరళలకు కేంద్ర బిందువుగా ఉన్నందున దక్షిణ భారతదేశంలోనే అత్యంత ప్రసిద్ధిగాంచిన శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ అమ్మవారిని దర్శించేందుకు లక్షల సంఖ్యలో భక్తులు రానందున కుప్పం రైల్వే స్టేషన్‌లో అన్ని రైళ్ళను ఒక నిమిషం పాటు నిలపదల చేయడం వల్ల భక్తులకు, ప్రజలకు ఎంతో సౌకర్యాన్ని కలుగుతుందని విన్నవించడం జరిగింది. అదేవిధంగా జాతర సమయాల్లో వారం రోజులపాటు ఉదయం,సాయం కాలం అదనంగా పుష్ పుల్ రైలును నడపాలని కోరడం జరిగింది.ముఖ్యంగా కుప్పం నుంచి ప్రయాణికులు,రోజువారి ఉద్యోగస్తులు బెంగళూరుకు వెళ్ళినప్పుడు పుష్పుల్ తర్వాత ఉదయం 10:30 వరకు ఏలాంటి రైలు లేనందున దీని మధ్య సమయంలో ఒక పుష్పుల్ లైను కొత్తగా ప్రవేశపెట్టాలని కోరడం జరిగింది, బెంగళూరు నుంచి బయలుదేరారు. హంసఫర్ ఎక్స్ప్రెస్, ఎర్నాకులం ఎక్స్ప్రెస్‌లను కుప్పంలో నిలుపుదల చేయాలని కోరడమైనది. దీనిపై డిఆర్ఎం సానుకూలంగా స్పందిస్తూ వీలైనంత రైలను కుప్పంలో నిలపదల చేయుటకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుప్పిగానిపల్లి నాగరాజు నాయుడు, కిషోర్ కుమార్,గుత్తార్లపల్లి సురేష్ తదితరులుపాల్గొన్నారు.

# శ్రీప్రసన్న తిరుపతి గంగమ్మ జాతర సందర్భముగా


## పొట్టేలు నరుకు వ్యక్తులు పోలీస్ స్టేషన్లో ప్రత్యేక ఐడి కార్డులను తీసుకోవాలన్న పోలీసులు



**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 13:**

కుప్పం పట్టణంలోని శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతర సందర్భముగా పొట్టేలు నరుకు వ్యక్తులు కుప్పం అర్బన్ పోలిస్ స్టేషన్‌లో 14,15,16,వతేదిలలో ఆధార్ కార్డు,ఒక పాస్ పోర్ట్ సైజు ఫోటో తీసుకుని వచ్చి పోలిస్‌స్టేషన్‌లో ఐడికార్డు తీసుకోవలసినదిగా తెలియజేశారు. నిభందనలు :1.ఐడికార్డు పొందు వ్యక్తులు కచ్చితంగా 20 సం:లు పై బడి ఉండవలెను. 2.ఐడి కార్డు పొందువ్యక్తుల పైన ఎలాంటి క్రిమినల్ కేసులుఉండరాదు క్రిమినల్ కేసులు వున్నా వ్యక్తులకు ఐడికార్డు ఇవ్వబడదు. 3.ఐడి కార్డుకి వచ్చువ్యక్తులు కత్తితోపాటు వచ్చి పోలీసులు అనుమతి పొందిన కత్తు లనే వినియోగించవలెను. 4.కుప్పంమం డలంకు చెందిన వ్యక్తులకు మాత్రమేపొట్టేలు నరకడానికి ఐడికార్డు ఇవ్వడం జరుగు తుందన్నారు. 5.పొట్టేలు నరికేటప్పుడు మద్యం సేవించరాదు. 6.పొట్టేలు నరికే వ్యక్తులుతమ ఐడి కార్డులనుమెడలోవేసు కోవాలి. 7.ఐడి కార్డును ఫోటోలో వున్నా వ్యక్తి తప్ప వేరేవ్యక్తి ధరించరాదు.పైనిబంధనలు ఉల్లంగించిన వారిపై పోలీసువారు తీసుకొనే చట్టపరమైన చర్యకు బాధ్యులు అవుతారని డివిజనల్ పోలీస్ వారు తెలియజేశారు.

# లయన్స్ క్లబ్ అఫ్ కుప్పం వారియర్స్ వారిచే వీల్ చైర్ వితరణ




**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 13:**

కంగుంది గ్రామంలోని అనారోగ్యంతో నడవలేని పరిస్థితిలోవున్న మణికుఆధునిక వీల్ చైర్ అందించడం, జరిగిందని లయన్స్ క్లబ్ అడ్వైసర్ మహేష్ చెప్పారు. అదేవిదంగా లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సోమశ్రఖర్ మాట్లాడుతూ 11 వేల విలువ గల వీల్ చైర్స్ వితరణగాఇచ్చిన లయన్స్ క్లబ్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యంకు లయన్స్‌క్లబ్ అఫ్ కుప్పం తరపున ధన్యవాదాలు తెలియ చేసారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు సత్యేంధ్ర శేఖర్, డైరెక్టర్ సెల్వం,శివ,సర్పంచ్ ధన శేఖర్ స్థానిక నాయకులు దివాకర్, షరీఫ్, నవీన్, కార్తీక్ గ్రామ పెద్దలుపాల్గొన్నారు.

## శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి

## వారి కళ్యాణం మహోత్సవం

# సందర్భంగా పట్టు వస్త్రాలు సమర్పణ



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 13:**

శ్రీకాళహస్తి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన ఊరందరు గ్రామంలో వెలిసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీచెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీచెన్నకేశవస్వామి వారి కళ్యాణం మహోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి దేవస్థానం తరపున పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళ హస్తీశ్వర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి టి.బాపిరెడ్డి దంపతులు, బొజ్జలసురేష్ రెడ్డి దంపతులు, ప్రదీప్ రెడ్డి, లక్ష్మయ్య, రవికుమార్ దేవస్థానం అధికారులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143



# రాష్ట్ర ఆదాయం పెరిగేలా చూడాలి

-మొదటిపేజీ తరువాయి




ముందున్నప్పటికీ... పన్ను ఆదాయం అస్థాయిలో ఎందుకు లేదో అధికారులు దష్టి పెట్టాలని... పన్ను ఎగవేతలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖల సమాచారంతో డేటా లేక్ ఏర్పాటు చేయాలని... ప్రతిశాఖకు ఏఐ బందం ఉండాలని ముఖ్యమంత్రి చెప్పారు. పన్ను చెల్లింపుదారులకు ఏఐ టూల్ ద్వారా సేవలు అందించేలా వచ్చే రెండు, మూడు నెలల్లో ఏఐ ఆధారిత పన్నుల వ్యవస్థను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎర్రచందనం నిల్వలను అంతర్జాతీయ మార్కెట్‌లో విక్రయించేలా కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. వేల కోట్ల రూపాయల విలువైన ఎర్రచందనం మన రాష్ట్రానికి మాత్రమే సొంతమని... దీనిని విక్రయించడం ద్వారా పెద్దఎత్తున ఆదాయం ఆర్జించవచ్చన్నారు. రాష్ట్రంలో ఎన్ని టన్నుల ఎర్రచందనం నిల్వలు ఉన్నాయి...వాటి విలువ ఎంత అనేదానిపై కమిటీ స్పష్టమైన నివేదిక ఇవ్వాలని చెప్పారు. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, గనులు, అటవీ.. ఇలా అన్ని రకాల ఆదాయాలు కలిపి 2025%-%26 సంవత్సరానికి రాష్ట్ర సొంత ఆదాయం రూ.1,34,208 కోట్లు ఆర్జించాలని లక్ష్యం పెట్టుకున్నారు. ఇది గత ఏడాది కన్నా 29 శాతం అధికం. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి మే 11 వరకు వాణిజ్య పన్నులు, అటవీ ఆదాయంలో తగ్గుదల కనిపించగా, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ నుంచి అనూహ్యంగా ఆదాయం పెరిగింది. అటు, ఈ ఆర్థిక సంవత్సరం మే 11 వరకు కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆదాయం గతేడాది కన్నా 26 శాతం తగ్గింది. 2024%-%25లో ఇదే కాలానికి కేంద్రం నుంచి రూ.17,170 కోట్లు రాగా... ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.12,717 కోట్లు మాత్రమే వచ్చింది అని అధికారులు వివరించారు.

# హాట్ టాపిక్‌గా మారిన దామోదర



**మెదక్ :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేసిన కామెంట్స్ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాఫిగ్గా మారాయి. తాను కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి కాకపోయినా? తనకు ఏం సంబంధం లేకపోయినా జగిత్యాల రాజకీయంపై దామోధర రియాక్ట్ కావడం చర్చనీయాంశంగా మారింది. ఆల్ ఆఫ్ సడెన్ గా జగిత్యాల జిల్లా పర్యటనకు వెళ్లారు మంత్రి దామోధర రాజనర్సింహ. ధర్మపురిలో ఏదో మొక్కు తీర్చుకున్న ఆయన.. జగిత్యాల వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో రివ్యూ చేశారు.ఆ తర్వాత నేరుగా మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లారు. అంతవరకు అంతా బాగానే ఉన్నా.. జీవన్ రెడ్డి నివాసంలో మంత్రి మాట్లాడుతూ? కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి పెద్ద అసెట్ అని..అసలు సిసలైన కాంగ్రెస్ వాది అంటూ కామెంట్స్ చేశారు. జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో అత్యంత సీనియర్ నేతని..పార్టీలో ఆయన గౌరవాన్ని కాపాడేందుకు తనవంతు ప్రయత్నం చేస్తానంటూ చేసిన కామెంట్స్ ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.మంత్రి దామోదర రాజనర్సింహా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు ఇంచార్జ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కరీంనగర్ జిల్లా రాజకీయాలతో ఆయనకు ఏం సంబంధం లేదు. అయితే రెండు రోజుల క్రితం జగిత్యాల జిల్లాకు వెళ్లిన మంత్రి?మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లారు. అంతేకాదు.. జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ సిచువేషన్ సెన్సిటీవ్ గా ఉన్నప్పటికీ? జీవన్ రెడ్డికి మద్దతుగా ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేశారు.అక్కడి సిట్టింగ్ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరిన నాటి నుంచే అక్కడ సీనియర్‌నేత మాజీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి, సిట్టింగ్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మధ్య పరిస్థితి ఉప్పు, నిప్పులా మారింది. ఇద్దరు నేతల మధ్య మాటలయుద్ధం రోజు రోజుకు తారాస్థాయికి చేరుతోంది. ఇద్దరి మధ్య పచ్చిగడ్డి భగ్గుమనేలా పరిస్థితి తయారైందట. ఇలాంటి పరిస్థితుల్లో మంత్రి దామోదర జీవన్‌రెడ్డికి మద్దతుగా కామెంట్స్ చేయడం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. అసలు జీవన్ రెడ్డి విషయంలో ఇన్ని రోజుల తర్వాత మంత్రి దామోదర ఇప్పుడే ఎందుకిలా కామెంట్స్ చేశారన్నదానిపై రకరకాల ఊహాగానాలు విన్పిస్తున్నాయి.మాజీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కొంత కాలంగా చేస్తున్న కామెంట్స్ పార్టీని, సీఎం రేవంత్ రెడ్డిని ఇరుకున పెట్టే విధంగా ఉంటున్నాయనే చర్చ పార్టీవర్గాల్లో విన్పిస్తోంది. పార్టీ ఫిరాయింపులతో పాటు తరచూ ఏదో ఒక ఇష్యూపై జీవన్‌రెడ్డి కామెంట్స్ చేస్తున్నారు. దీంతో సీఎం రేవంత్ రెడ్డితో పాటు పార్టీలో ముఖ్యమైన నేతలు కూడా జీవన్‌రెడ్డి విషయంలో అంటీముట్టనట్టే వ్యవహరిస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. ఇన్నాళ్లు జీవన్ రెడ్డి విషయంలో ఎప్పుడూ స్పందించని దామోధర ఇప్పుడు ఆయనను వెనుకేసుకొస్తూ మాట్లాడ్డం వెనుక మరేదో ఉందనే టాక్ నడుస్తోంది. ఈ మధ్య జరిగిన ఐఏఎస్ బదిలీల విషయంలో ఆరోగ్య శాఖలోని ఇద్దరు అధికారులను మంత్రికి సంబంధం లేకుండా బదిలీ చేశారనే చర్చ నడుస్తోంది. అప్పటినుండి రగిలిపోతున్న దామోధర? ఇప్పుడిలా రియాక్ట్ అయ్యారనే టాక్ విన్పిస్తోంది.అయితే కరీంనగర్ జిల్లాలో జీవన్ రెడ్డికి, ఎమ్మెల్యే సంజయ్ కి మధ్య అస్సలు పొసగడంలేదని బహిరంగ రహస్యమే. సీఎం రేవంత్ రెడ్డి మనిషిగానే ఎమ్మెల్యే సంజయ్ కి ముద్ర పడింది. సంజయ్ సైతం నియోజకవర్గ అభివృద్ధి నిధుల కోసం నేరుగా సీఎంనే సంప్రదించి నిధులను మంజురు చేయించుకుం టున్నారట.అయితే సంజయ్ కుమార్ కి, జీవన్ రెడ్డికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరిన ఇలాంటి పరిస్థితుల్లో మంత్రి దామోదర చేసిన కామెంట్స్ ఇప్పుడు కాకపుట్టిస్తున్నాయి. దీనిపై సంజయ్ కుమార్ వర్గం అసహనం వ్యక్తం చేస్తుండగా?అటు సీయం రేవంత్ ఈ అంశంపై ఎలా రియాక్ట్ అవుతారన్నది ఆసక్తికరంగా మారింది.

# అందుబాటులోకి జీహెచ్‌ఎంసీ యాప్




**హైదరాబాద్ :** హైదరాబాద్ నగర జనాభా రోజురోజుకూ పెరుగుతోంది. జనాభా తోపాటు.. సమస్యలు కూడా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ కీలక నిర్ణయం తీసుకుంది. మై జీహెచ్‌ఎంసీ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని ద్వారా సమస్యల పరిష్కారాన్ని సులభతరం చేశారు. పలు సేవలను అందిస్తున్నారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రజల కోసం జీహెచ్‌ఎంసీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. పలు రకాల పౌర సేవలను అందించడానికి 'మై జీహెచ్‌ఎంసీ' మొబైల్ యాప్ అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని ద్వారా అందించే సేవలను జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వి కర్ణన్ వివరించారు. నగర పౌరులు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని.. అరచేతి నుంచే సేవలను పొందాలని సూచించారు..ఈ యాప్ ద్వారా పారిశుద్ధ్యం, ఇంజినీరింగ్, ఆరోగ్యం, వీధి దీపాలు, మురుగునీటి సమస్య, రహదారులను ఊడ్చడం వంటి సమస్యలపై ఫిర్యాదు చేయాల్సి వస్తే.. ఫొటో తీసి సమస్య ఉన్న ప్రాంతం నుంచే ఫిర్యాదు చేయవచ్చు..పౌరులు పంపిన ఫొటోలను కంట్రోల్ రూమ్ నుంచి పరిశీలిస్తారు. యాప్‌లో ఫిర్యాదు నమోదైన ప్రాంతానికి సంబంధిత అధికారులను పంపిస్తారు..ఫిర్యాదు చేసిన వ్యక్తి మొబైల్‌కు కంప్లైంట్ నంబర్, సంబంధిత అధికారి ఫోన్ నెంబర్లతో మెసేజ్ వస్తుంది. యాప్‌లో ఫిర్యాదు పరిష్కారమైందా, లేదా అని సూరిచూసుకోవచ్చుసమస్య పరిష్కారం కాకపోయినా.. అయినట్టు చూపే అధికారులపై కంట్రోల్ రూమ్ నంబర్ 040-21111111 కు ఫిర్యాదు చేయొచ్చు.సమస్యల పరిష్కారమే కాకుండా.. పలు సేవల కోసం దీన్ని వినియోగించవచ్చు. ట్రేడ్ లైసెన్సుకు దరఖాస్తు, ఆస్తిపన్ను మదింపు, పెంపుడు శునకానికి లైసెన్సు తీసుకోవడం, నిర్మాణ వ్యర్థాల తరలింపునకు వాహనాన్ని బుక్ చేసుకోవచ్చు.ప్రజల నివాస ప్రాంతాల్లో దోమల సమస్య, వీధి దీపాల ఏర్పాటు, రోడ్లపై గుంతలు, వీధి కుక్కలు, ఆహార కల్తీ, తదితర సమస్యలపైనా ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చు.ట్రేడ్ లైసెన్సు, ఆస్తిపన్ను, ఇతరత్రా పన్నులను డెబిట్ కార్డు, యూపీఐ ద్వారా చెల్లించవచ్చు. జీహెచ్‌ఎంసీ కార్యాలయాలు, వార్డు ఆఫీసులు, ప్రజా మరుగుదొడ్లు, వాతావరణ సమాచారం.. ఇలా చాలా అవసరమైన సేవలు పొందవచ్చు..గ్రేటర్ ప్రజల సౌకర్యం కోసం ఈ యాప్‌ను మరింత సులభతరంగా మార్చామని.. జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వి కర్ణన్ వివరించారు. ఈ యాప్‌ను ఉపయోగించుకుని వ్యక్తిగత, సమాజ సమస్యల పరిష్కారం పొందవచ్చని చెప్పారు..ఈ యాప్ ఆండ్రాయిడ్, ఐఓఎస్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులో ఉంది. దీన్ని ప్లే స్టోర్, యాప్ స్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.డిజిటల్‌గా సంతకం చేసిన జనన, మరణ ధృవపత్రాలను దీని ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇంటి నుంచి నిర్మాణ వ్యర్థాలను తొలగించడానికి ఈ యాప్ ద్వారా వాహనాన్ని బుక్ చేసుకోవచ్చు.

## రాబోయే రోజుల్లో భారాస విస్తృత పోరాటాలు

-మొదటిపేజీ తరువాయి

వెలుగుచూసిన ఉద్యోగ నియామకాల్లో అవకతవకలపై సమగ్ర వ్యూహంతో ప్రజా ఉద్యమాలు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర చరిత్రలోనే అత్యంత భారీ సభగా ఎల్కతుర్తి సభ నిలిచిపోతుందన్న కేటీఆర్.. విజయానికి కారణమైన ప్రతి కార్యకర్త, నేతకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర రాజకీయాలకు ఎప్పుడూ కేంద్ర బిందువు భారాస పార్టీయే అన్న ఆయన.. వరంగల్ సభ తర్వాత ప్రజలు, కార్యకర్తల్లో ఓ పాజిటివ్ ఎనర్జీ వచ్చిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ అరాచకాలపై అలుపెరగని పోరాటం చేసే ఉత్సాహం కలిగిందని.. రాష్ట్ర ప్రజలకు ఏనాటికైనా భారాసనే శ్రీరామరక్ష అన్న సంగతి మరోమారు నిరూపితం అయిందని అన్నారు.

## వయ్యారి భామ.. నీ హంస నడక!

-మొదటిపేజీ తరువాయి

చేరుకున్న దాదాపు 109 దేశాలకు చెందిన మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. కాగా మంగళవారం ప్రభుత్వం హెరిటేజ్ వాక్‌లో భాగంగా వారు చార్మినార్‌ను సందర్శించారు. విశిష్టమైన నగర వారసత్వ వైభవానికి ఈ అందాల ముద్దుగుమ్మలు ఫిదా అయిపోయారు. చార్మినార్‌ను తిలకించడమే కాకుండా దాని ముందు ఏర్పాటు చేసిన వేదికపై గ్రూప్ ఫోటో దిగారు. చార్మినార్ చరిత్ర, గొప్పదనం గురించి టూరిజం శాఖ గైడ్‌లను అడిగి తెలుసుకున్నారు. కొందరు తమ ఫోన్‌లలో చార్మినార్ అందాలను బంధించారు.

**గాజులు, ముత్యాల హారాల షాపింగ్**

నగర జీవనశైలి, ఇక్కడి విభిన్న సంస్కృతుల సమ్మేళనాన్ని ప్రపంచ సుందరీమణులకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో చార్మినార్ సమీపంలోని లాడ్ బజారులో ఎంపిక చేసిన తొమ్మిది దుకాణాల్లో హెరిటేజ్ వాక్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ బ్యాంగిల్స్, ముజీబ్ బ్యాంగిల్స్, కనహయ్యలాల్, మోతీలాల్ కర్వా, గోకుల్ దాస్ జరీవాల, కేఆర్ కాసత్, జాజు పెరల్స్, ఏ హెచ్ జరీవాల, అఫ్జల్ మియా కర్చోబే వాలే దుకాణాల్లో ఈ మిస్ వరల్డ్ తారలు అందమైన గాజులు, ముత్యాల హారాలు తదితర అలంకరణ వస్తువులు తీసుకున్నారు.

**నగర విశిష్టతను చాటాలన్న వ్యాపారులు**

లాడ్ బజార్ వ్యాపారులు కొందరు సుందరీమణుల వద్ద డబ్బులు తీసుకోవడానికి నిరాకరించారు. మీమీ దేశాల్లో హైదరాబాద్ విశిష్టతను, చార్మినార్ లాడ్ బజార్ ప్రత్యేకతను చాటాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా లాడ్ బజార్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రిక్షాలు, రంగురంగుల అలంకరణలు ఆకట్టుకున్నాయి. సుందరీమణుల హెరిటేజ్ వాక్ సందర్భంగా పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాట్లు చేసింది.

## 'దేశంలో ఎక్కడా ఇలాంటి పథకం లేదు'

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 52,000 మందికి ఉద్యోగ అవకాశాలు ఇచ్చాం. మిగిలిన ఉద్యోగాల కోసం జాబ్ క్యాలెండర్ ప్రకటించాం. నిరుద్యోగ యువత తలెత్తుకొనేలా రాజీవ్ యువ వికాస పథకాన్ని తీసుకొచ్చాం. భారతదేశంలో ఇలాంటి పథకం ఎక్కడా లేదు. జూన్ రెండవ తేదీ కల్లా యువజన వికాసం పథకం లబ్ధిదారులకు మంజూరు లెటర్లు అందజేస్తాం. అవగాహన లేని కొన్ని సోషల్ మీడియా సిబిల్ స్కోర్ విషయంలో తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నాయి. సిబిల్ స్కోర్ కు రాజీవ్ యువ వికాస్ పథకానికి ఎలాంటి సంబంధం లేదు' అని మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## రేవంత్ టార్గెట్‌గా హైడ్రాపై ఈటెల బాణాలు



**హైదరాబాద్ :** బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌పై ఫైర్ అయ్యారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా.. ఇళ్లు కూల్చడమే లక్ష్యంగా పని చేస్తున్నారని ఆరోపించారు. ఎవరు చెప్పినా విననివారిని నాయకుడు అనరు.. సైకో అంటారు.. అని మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల సమస్యలు నిర్లక్ష్యం చేసి.. హైడ్రా పేరుతో పక్కా ఇళ్లను కూలగొట్టే పనిలో ఉన్నారని.. బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ ఆరోపించారు. 1965లో అల్వాల్‌లో ఏర్పడిన కాలనీనిలో ఇళ్లను కూలగొట్టే ప్రయత్నం చేస్తూ.. గుడులకు కూడా నోటీసులు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు అక్కడ జనావాసాలకు ఆస్కారం లేదని.. అప్పుడు ఇల్లు కట్టుకున్నారని వివరించారు. ఒక తరం త్యాగం చేస్తే.. రెండో తరం ఇల్లు కట్టుకుంది.. మూడో తరం చదువుకుంటోందని ఈటెల వ్యాఖ్యానించారు.'ప్రజల జీవనంలో మంచి మార్పు వస్తదని ముఖ్యమంత్రిని చేస్తే.. మేం ఎవరు చెప్పినా వినను.. నాకు నేను నిర్ణయం తీసుకుంటానంటున్నడు. హైడ్రా పేరుతో పక్కా ఇల్లు కూలగొట్టుడే.. అడ్డమొచ్చినవాళ్లను బుల్డోజర్లతో తొక్కవలసిందే అన్నట్లుగా స్టేట్‌మెంట్ ఇస్తున్నడు. ఇంటెలిజన్స్ వ్యవస్థను అడిగినా ఇక్కడి ప్రజల పరిస్థితి చెప్తారు. అయినా ఎందుకు వినడం లేదు. ఎవరు చెప్పినా విననివారిని నాయకుడు అనరు.. సైకో అంటరు. ఆయనకు ఆయనే చెప్పుకుంటున్నరు.. క్రాక్ అని. ఇలానే నల్లచెరువులో హైడ్రాతో ఇల్లు కూలగొట్టినప్పుడు.. బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకుని చనిపోయింది' అని ఈటెల రాజేందర్ వ్యాఖ్యానించారు.'ప్రజలు కంటిమీద కునుకు లేకుండా బాధపడ్తుంటే.. ఆత్మహత్య చేసుకుంటుంటే.. నవ్వేవాళ్లను సైకో అంటరు. కోర్టుల్లో అడ్వకేట్లు వాదిస్తరు. అంతిమ న్యాయ నిర్ణేత జడ్జి. ప్రజాస్వామ్యంలో ఏ పార్టీ కర్తవ్యం ఆ పార్టీకి ఉంటది. ఆయా పార్టీల ఎజెండా ఆయా పార్టీలకు ఉంటది. కానీ అంతిమంగా న్యాయ నిర్ణేతలు ప్రజలే ఉంటరు. నేను ఆనాడు ఏ పైఅధికారితో మాట్లాడినా కూడా.. కూలగొట్టడం లేదని, ఆక్రమించుకోవడం లేదని చెప్పారు. చివరకు కిరాయికి ఉండే వాళ్లతో దొంగ స్టేట్ మెంట్లు ఇప్పించారు' అని ఈటెల మండిపడ్డారు.'గత 5-10 ఏళ్ల కిందట నిర్మించిన ఇండ్లను, కట్టడాలను కూలగొట్టమని హైడ్రా ప్రకటించింది. మల్లీ బాచుపల్లి, ప్రగతి నగర్‌లో 5-7 అంతస్థుల భవనాలను కూలగొడతామని నోటీసులిచ్చారు. అక్కడ నివాసం ఉంటున్న ప్రజలు ఆర్తనాదాలు పెట్టారు. మచ్చబొల్లారంలో 133 డివిజన్‌లో ఒక హిందూ శ్మశానవాటికతో పాటు.. ముస్లిం శ్మశానవాటికలు ఉన్నాయి. ఇవి గవర్నమెంట్ భూమిలో వెలిసినవి కాదు. ఈ శ్మశాన వాటిక కోసం సామల వెంకట్ రెడ్డి అనే భూదాత 20 ఎకరాల భూమి కొని.. 5 ఎకరాల భూమి ముస్లిం శ్మశానవాటికకు, 15 ఎకరాల భూమిని హిందూ శ్మశానవాటికకకు ఇచ్చారు. మచ్చబొల్లారం చుట్టూ 55 కాలనీలు ఉంటాయి. అక్కడ భూముల్లో కూడా కూల్చివేతలు చేశారు' అని రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.'రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ కుప్పకూలడానికి ప్రధాన కారణం సీఎం రేవంత్ రెడ్డి. నేను ఆరు బడ్జెట్‌లు ప్రవేశపెట్టిన మాజీ ఆర్థిక మంత్రిని. సంవత్సరానికి రూ.5 వేలు కూడా అదనంగా ఖర్చుపెట్టే ఆస్కారం లేదని రేవంత్ రెడ్డికి చెప్పిన. 6 గ్యారంటీలు, 66 హామీలు, 420 పనులకు అనేక రకాలుగా అబద్ధాలు చెప్పిన వ్యక్తి రేవంత్ రెడ్డి. 15 నెలల పాలనలోనే ప్రజలకు ఈ విషయం అర్థమైంది' అని ఈటెల వ్యాఖ్యానించారు.

నామినేటెడ్ పదవుల్లో యువతకి ప్రాధాన్యత ఇవ్వాలని

## సీఎంకు యూనిట్ ఇంచార్జి గిరిధర్ వినతి



**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే13:** కుప్పం నియోజకవర్గ స్థాయిలో నామినేటెడ్ పదవుల్లో యువతకి ప్రాధాన్యత ఇవ్వాలని. యువత గత ఎన్నికల్లో అన్నిటికి తెగించి పోరాడారు, కేసులు పెట్టుకుని ఇబ్బందులు పడ్డాము. తీవ్ర నిరాశలో ఉన్న యువతకి తగిన గుర్తింపు ఇవ్వాలని శాంతిపురం మండలం కర్లగెట్టు యూనిట్ ఇంచార్జి గిరిధర్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని సచివాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని తెలియచేసారు.

## చంద్రయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం



**గుడిపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 13:** కుప్పంనియోజకవర్గం గుడిపల్లి మండలం దాసమానపల్లి గ్రామానికి చెందిన, చంద్రయ్య తను కూలిపనులకు వెళ్లి నడుచుకుని వస్తున్నపుడు రోడ్‌యాక్సిడెంట్ జరిగి, చనిపోయాడు తనకు భార్య ముగ్గురుపిల్లలు అందరూ అనాధులైనారు. తను తెలుగుదేశం పార్టీ కార్యకర్త 100 రూపాయలు కట్టి సభ్యత్వం తీసుకొన్నందున వీరికి పార్టీ అండగా నిలిచి వీరి కుటుంబానికి 5 లక్షలురూపాయిలు మంజూరు, చేసి వీరి కుటుంబాన్ని ఆదుకున్నారు. వీరి కుటుంబం అంత నారాచంద్ర బాబునాయుడుకి పార్టీకి ఎప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్ పిఎస్ మునిరత్నం, టీటీడీ బోర్డ్ మెంబర్ శాంతా రాం, క్లస్టర్ ఇంచార్జ్ జిఎం రాజు, పంచాయితీ పార్టీ అధ్యక్షులు గోపి, పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించి చెక్కు అందించారు.

## ఎస్ఆర్‌పురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పోటీకి పోటీ ఎక్కువే

ప్రతిసారి ఎస్ఆర్ పురం మండలంలో కమ్మ సామాజిక వర్గానికే నా మండల అధ్యక్షుడు పదవులు ?

బిసి లు, ఎస్సీలు అధ్యక్షులు పదవికి పనికిరారా ?


**ఎస్ ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 13:**

ఎస్ఆర్‌పురం మండలంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్ష పోటీకి నువ్వా నేనాఅంటూ సై సై అంటూ ముందుకు దూసుకుపోతు న్నట్లు సమాచారం... ఎస్ ఆర్ పురం మండల అధ్యక్ష పదవి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఎస్ఆర్ పురం మండలంలో మొదటిసారిగా హిమాచలపతి రెడ్డి మరల ప్రతిసారి కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారే ఎస్ ఆర్‌పురం మండల అధ్యక్ష పదవి అనుభవిస్తున్నారు అంటే ఎస్ఆర్ పురం మండలంలో మిగిలిన సామాజిక వర్గాలు మండల అధ్యక్షు పోటీకి పనికిరారా అంటూ ఎస్ ఆర్ పురం మండలంలో బీసీలు, ఎస్సీలు మైనారిటీలు చర్చించుకుంటున్నారు.ఎస్ ఆర్ పురం మండలంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా ఉండే నాయకుడు తెలుగుదేశం పార్టీలో కార్యకర్తకు నాయకులకు మంచి జరిగినా చెడు జరిగినా వారిని పలకరించి చేదోడు వాదోడుగా ఉండే సమర్థవంతమైన నాయకుడు అయితేనే ఎస్ఆర్ పురంమండల పార్టీ అధ్యక్షుడిగా నియామకానికి అర్హుడు అలా లేకుండా వారికి నచ్చినట్లు వారికి అనుకూలంగా ఉన్న వాళ్లకు వస్తాసు పలికే నాయకుడు మాకు అవసరం లేదు అంటూ ఎస్ఆర్‌పురం మండల తెలుగుదేశం నాయకులు చర్చించు కుంటున్నారు. ఎస్ఆర్‌పురం మండల పార్టీ అధ్యక్షుడు పోటీకి గంధమనేని రాజశేఖర్ నాయుడు, గంధమనేని జయశంకర్ నాయుడు, గుత్తా వేమన నాయుడు బికేఎస్ మునివర్ధనాయుడు, సాఫ్ట్వేర్ బాలు, కేయం రవి, పైనేని మురళి, ఎస్ఆర్‌పురం టిడిపి మండల అధ్యక్షుడు పోటీకి ఆశావాహులుగా పోటీ పడుతున్నారు. ఈసారి ప్రభుత్వ విప్ జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ సహకారంతో ఎస్ఆర్ పురం మండల అధ్యక్ష పదవి ఎవరికి వరిస్తుందో కమ్మవారికి వరిస్తుందో లేకుండా బీసీలకు ఎస్సీలకు మైనారిటీలకు అధ్యక్ష పదవి వరిస్తుందో వేచి చూడాలి మరి?..

# క్రమంగా దిగి వస్తున్న పసిడి, వెండి ధరలు..

అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం దేశీయంగా పడుతుంది. డాలర్ మారకం ఆధారంగా పసిడి ధరలు ఉంటాయి. ఈ నేపథ్యంలో దేశీయంగా బంగారం ధరలు స్థిరంగా ఉండడం లేదు. అయితే ఇప్పుడిప్పుడే వాణిజ్య యుద్ధ భయాలు తగ్గడంతో అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు భారీగా దిగివస్తున్నాయి. దీంతో దేశీయంగా కూడా పసిడి ధర పరుగుకి కళ్ళెం పడింది. క్రమంగా దిగి వస్తుంది. ఇదే బాటలో వెండి కూడా పయనిస్తూ.. రోజు రోజుకీ దిగి వస్తుంది.అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం దేశీయంగా పడుతుంది. డాలర్ మారకం ఆధారంగా పసిడి ధరలు ఉంటాయి. ఈ నేపథ్యంలో దేశీయంగా బంగారం ధరలు స్థిరంగా ఉండడం లేదు. అయితే ఇప్పుడిప్పుడే వాణిజ్య యుద్ధ భయాలు తగ్గడంతో అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు భారీగా దిగివస్తున్నాయి. దీంతో దేశీయంగా కూడా పసిడి ధర పరుగుకి కళ్ళెం పడింది. క్రమంగా దిగి వస్తుంది. ఇదే బాటలో వెండి కూడా పయనిస్తూ.. రోజు రోజుకీ దిగి వస్తుంది. ఈరోజు మంగళవారం మే 13 వ తేదీన తెలుగు రాష్ట్రాలలోని ప్రధాన నగరమైన హైదరాబాద్ లో ప్యూర్ గోల్డ్ అంటే 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.96,870లు గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 88,790లు గా కొనసాగుతోంది. అయితే ఇవే ధరలు తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాలైన రాజమండ్రి, విశాఖ పట్నం, విజయవాడ, పొద్దుటూరు, వరంగల్ ల్లో కూడా కొనసాగుతున్నాయి.





చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది. దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88 940లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 97,020లు గా కొనసాగుతోంది. కోల్‌కతా లో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది.

బెంగళూరు లో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది. కేరళ లో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది. బంగారం బాటలోనే పయనిస్తూ వెండి ధరలు కూడా దిగి వస్తున్నాయి. వరసగా కొన్ని రోజులుగా వెండి ధర నేల చూపు చూస్తూనే ఉంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ మార్కెట్ లో నిన్నటి తో పోలిస్తే ఈ రోజు కిలో వెండి ధర వంద రూపాయలు తగ్గింది. దీంతో ఈ రోజు కిలో వెండి ధర రూ. 1,08,900లు గా కొనసాగుతోంది.

# ఆరు ప్రధాన నగరాలకు విమానాలు రద్దు!

భద్రతా కారణాల దృష్ట్యా ఎయిర్ ఇండియా మే 13, 2025న జమ్మూ, అమృత్‌సర్, చండీగఢ్, లేహ్, శ్రీనగర్, రాజ్‌కోట్‌లకు వెళ్లే అన్ని విమానాలను రద్దు చేసింది. ఇటీవలి పరిణామాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. భారతదేశం-పాకిస్తాన్ ఉద్రిక్తతల తర్వాత ఈ విమానాశ్రయాలన్నీ ఇటీవల తిరిగి ప్రారంభమయ్యాయి. పాకిస్తాన్‌తో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో, భారత విమానయాన సంస్థలు ప్రయాణీకులకు కీలక సూచనలు జారీ చేశాయి. భద్రతా కారణాల రీత్యా పలు విమానాలు రద్దు చేస్తున్నట్లు తెలిపింది. అలాగే, ప్రయాణీకులు చెక్ ఇన్ కోసం మూడు గంటలు ముందుగానే ఎయిర్ పోర్ట్‌కు చేరుకోవాలని ఎయిర్ ఇండియా ట్రావెల్ అడ్వైజరీ జారీ చేసింది. భారత్ - పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నందున, దేశవ్యాప్తంగా విమానాశ్రయాలలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ నేపథ్యంలో 75 నిముషాల ముందే చెక్ ఇన్ క్లోజ్ అవుతుందని ఎయిర్ ఇండియా తెలిపింది. ప్రయాణీకులు భద్రతా తనిఖీలు చెక్ ఇన్ ఫార్మాలిటీస్ పూర్తి చేసుకోవడానికి సమయానికి ముందే తమ తమ విమానాశ్రయాలకు చేరుకోవాలని ఎయిర్ ఇండియా, ఇండిగోతో పాటు స్పైస్‌జెట్ విజ్ఞప్తి చేశాయి. మే 13న జమ్మూ, అమృత్‌సర్, చండీగఢ్, లేహ్, శ్రీనగర్, రాజ్‌కోట్‌లకు బయలుదేరే విమానాలను ఎయిర్ ఇండియా రద్దు చేసింది. సోమవారం రాత్రి 11:38 గంటలకు సోషల్ మీడియా పోస్ట్‌లో ఎయిర్ ఇండియా కంపెనీ ఒక ప్రకటనలో, కొత్త పరిణామాల దృష్ట్యా, ప్రయాణికుల భద్రతను అత్యంత ప్రాధాన్యతగా పరిగణిస్తున్నామన్నారు. జమ్మూ, అమృత్‌సర్, చండీగఢ్, లేహ్, శ్రీనగర్, రాజ్‌కోట్‌లకు బయలుదేరే విమానాలను మే 13, 2025న రద్దు చేసినట్లు తెలిపింది. తమ బృందం పరిస్థితిని చురుగ్గా పర్యవేక్షిస్తోందని ఎయిర్‌లైన్ తెలిపింది. భారత్-పాకిస్తాన్ మధ్య సైనిక వివాదం నేపథ్యంలో తాత్కాలికంగా మూసివేసిన తర్వాత సోమవారం పౌర విమానాల కోసం తిరిగి తెరిచిన విమానాశ్రయాలలో ఈ ఆరు విమానాశ్రయాలు ఉన్నాయి. అమృత్‌సర్‌లో ముందుజాగ్రత్త బ్లాక్‌అవుట్ చర్యలు అమలు చేసిన తర్వాత సోమవారం సాయంత్రం అమృత్‌సర్‌కు వెళ్లే ఇండిగో విమానం దేశ రాజధానికి తిరిగి వచ్చిందని వర్గాలు తెలిపాయి. భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ తర్వాత, పరిస్థితి మెరుగుపడింది. విమానాశ్రయం మరోసారి కార్యకలాపాలతో సందడిగా మారింది. అయినప్పటికీ జమ్మూ, శ్రీనగర్, లేహ్, జోధ్‌పూర్, అమృత్సర్, భుజ్, జామ్‌నగర్, చండీగఢ్, రాజ్‌కోట్‌లకు విమానాలు మే 13 నుండి తిరిగి ప్రారంభమవుతాయని ఎయిర్ ఇండియా ట్వీట్ చేసింది.




# దేశమా.. ఐపీఎలా..?

భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధం సమసిపోయాక ఐపీఎల్ 2025 పున?ఃప్రారంభ తేదీని ప్రకటించారు. మే 17 నుంచి క్యాష్ రిచ్ లీగ్ కొన్ని మార్పులతో కొనసాగుతుంది. మే 8న రద్దైన పంజాబ్, ఢిల్లీ మ్యాచ్ మే 24కు షెడ్యూల్ కాగా.. కొన్ని మ్యాచ్‌ల వేదికల్లో మార్పులు జరిగాయి. లీగ్ మ్యాచ్‌ల వేదికలను ఖరారు చేసిన బీసీసీఐ.. ప్లే ఆఫ్స్ వేదికలను ప్రకటించాల్సి ఉంది. వారం వాయిదా అనంతరం క్యాష్ రిచ్ లీగ్ జూన్ 3న జరిగే ఫైనల్‌తో ముగుస్తుంది. ఇదిలా ఉంటే, భారత్, పాక్ మధ్య యుద్ధం నేపథ్యంలో ఐపీఎల్ 2025లో ఆడే విదేశీ ప్లేయర్లంతా స్వదేశాలకు వెళ్లిపోయారు. లీగ్ పునఃప్రారంభం కానుండటంతో వారు తదుపరి మ్యాచ్‌లకు అందుబాటులోకి వస్తారా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. చాలా మంది క్రికెటర్లు ఐపీఎల్‌లో తిరిగి పాల్గొనేందుకు సంసిద్ధత వ్యక్తం చేయగా.. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, వెస్టిండీస్, సౌతాఫ్రికాకు చెందిన క్రికెటర్లు ఇంకా డైలమాలో ఉన్నారు. ఐపీఎల్ తదుపరి మ్యాచ్‌లు జరుగబోయే తేదీల్లో ఇంగ్లండ్, వెస్టిండీస్ జట్ల మధ్య వన్డే సిరీస్ షెడ్యూలై ఉంది. మే 29, జూన్ 1, 3 తేదీల్లో ఇరు జట్లు మూడు వన్డేలు ఆడనున్నాయి. ఈ సిరీస్ కోసం ఎంపిక చేసిన ఇంగ్లండ్, వెస్టిండీస్ జట్లలో ప్రస్తుతం ఐపీఎల్ ఆడుతున్న ఆటగాళ్లు చాలా మంది ఉన్నారు. ఇంగ్లండ్ ఆటగాళ్లలో జోస్ బట్లర్ (గుజరాత్), విల్ జాక్స్ (ముంబై), జేకబ్ బేతెల్ (ఆర్సీబీ), జోఫ్రా ఆర్చర్ (రాజస్థాన్), జేమీ ఓవర్టన్ (సీఎస్‌కే).. వెస్టిండీస్ ఆటగాళ్లలో ఫెర్పాన్ రూథర్‌ఫోర్డ్ (గుజరాత్), రొమారియో షెపర్డ్ (ఆర్సీబీ), షమార్ జోసఫ్ (లక్నో) వేర్వేరు జట్ల తరఫున ఐపీఎల్‌లో ఆడుతున్నారు. ఐపీఎల్ తేదీలతో ఇంగ్లండ్, విండీస్ వన్డే సిరీస్ క్లాష్ కావడంతో వీరంతా ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. మరోవైపు ఐపీఎల్ ఫైనల్ ముగిసిన వారం రోజుల్లోనే ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా జట్ల మధ్య డబ్ల్యూటీసీ ఫైనల్ జరగాల్సి ఉంది. ఈ కీలక మ్యాచ్ కోసం ఇరు జట్లను ఇవాళే? ప్రకటించారు. ఇరు జట్లలో మొత్తం 13 మంది ఆటగాళ్లు ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో పాల్గొంటున్నారు. ఐపీఎల్ తర్వాత వారం రోజుల వ్యవధే ఉండటంతో వీరు ఏ నిర్ణయం తీసుకుంటారో అని అంతా ఎదురుచూస్తున్నారు. ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు ఐపీఎల్‌లో పాల్గొనే విషయాన్ని ఆటగాళ్లకే వదిలేయగా.. క్రికెట్ సౌతాఫ్రికా ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

ఆసీస్ ఆటగాళ్లు..
పాట్ కమిన్స్ (ఎస్ఆర్‌హెచ్)
ట్రవిస్ హెడ్ (ఎస్ఆర్‌హెచ్)




జోష్ హాజిల్‌వుడ్ (ఆర్సీబీ)
జోస్ ఇంగ్లిస్ (పంజాబ్)
మిచెల్ స్టార్క్ (ఢిల్లీ)
సౌతాఫ్రికా ఆటగాళ్లు..
మార్క్రమ్ (లక్నో)
ఎంగిడి (ఆర్సీబీ)
స్టబ్స్ (ఢిల్లీ)
కార్బిన్ బాష్ (ముంబై ఇండియన్స్)
ర్యాన్ రికెల్టన్ (ముంబై ఇండియన్స్)
జన్సెన్ (పంజాబ్)
రబాడ (గుజరాత్)
ముల్దర్ (ఎస్ఆర్‌హెచ్)

పైన పేర్కొన్న ఆటగాళ్లలో కొందరు ప్లే ఆఫ్స్‌కు చేరుకునే అవకాశం లేని జట్లకు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. వీరి నుంచి ఎలాంటి ఇబ్బంది లేదు. ప్లే ఆఫ్స్ రేసులో ముందున్న జట్లకు (గుజరాత్, ఆర్సీబీ, పంజాబ్, ముంబై, ఢిల్లీ) ప్రాతినిథ్యం వహిస్తున్న ఆటగాళ్లతో సమస్య వస్తుంది. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు ఎంపిక చేసిన సౌతాఫ్రికా జట్టులో ఏకంగా ఎడుగురు ఆటగాళ్లు ప్లే ఆఫ్స్ రేసులో ముందున్న జట్లకు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. వీరంతా దేశమా.. ఐపీఎలా అని తలలు బాదుకుంటున్నారు.

**ఐపీఎల్ 2025లో ఆడుతున్న విదేశీ ఆటగాళ్ల జాబితా..**

టిమ్ డేవిడ్, ఫిల్ సాల్ట్, జేకబ్ బేతెల్, లియామ్ లివింగ్‌స్టోన్, రొమారియో షెపర్డ్, జోష్ హాజిల్‌వుడ్, లుంగి ఎంగిడి, నువాన్ తుషార,
డెవాన్ కాన్వే, రచిన్ రవీంద్ర, సామ్ కర్రన్, డెవాల్డ్ బ్రెవిస్, జేమీ ఓవర్టన్, నాథన్ ఎల్లిస్, నూర్ అహ్మద్, మతీష పతిరణ
జోష్ ఇంగ్లిస్, మిచెల్ ఓవెన్, ఆరోన్ హార్డీ, అజ్మతుల్లా ఒమర్జాయ్, మార్కో జన్సెన్, మార్కస్ స్టోయినిస్, జేవియర్ బార్ట్‌లెట్
ఆండ్రీ రస్సెల్, సునీల్ నరైన్, క్వింటన్ డి కాక్, రోవ్‌మన్ పావెల్, రహ్మానుల్లా గుర్బాజ్, మోయిన్ అలీ, స్పెన్సర్ జాన్సన్, అన్రిచ్ నోర్జే
ట్రావిస్ హెడ్, పాట్ కమ్మిన్స్, హెన్రిచ్ క్లాసెన్, కమిందు మెండిస్, వియాన్ ముల్డర్, ఎషాన్ మలింగ
జోస్ బట్లర్, షెర్ఫెన్ రూథర్‌ఫోర్డ్, రషీద్ ఖాన్, కరీం జనత్, దాసున్ షనక, గెరాల్డ్ కోయెట్జీ, కగిసో రబడ
ఫాఫ్ డుప్లెసిస్, జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్, సెదిఖుల్లా అటల్, ట్రిస్టన్ స్టబ్స్, డొనొవన్ ఫెరియెరా, దుష్మంత చమీరా, మిచెల్ స్టార్క్
బెవాన్ జాకబ్స్, విల్ జాక్స్, మిచెల్ సాంట్నర్, కార్బిన్ బాష్, ర్యాన్ రికెల్టన్, రీస్ టాప్లే, ట్రెంట్ బౌల్ట్, ముజీబ్ రెహ్మాన్ఎయిడెన్ మార్క్రమ్, డేవిడ్ మిల్లర్, మిచెల్ మార్ష్, మాథ్యూ బ్రీట్జ్కీ, నికోలస్ పూరన్, షమార్ జోసఫ్షిమ్రోన్ హెట్‌మైర్, వనిందు హసరంగ, డ్రి ప్రిటోరియస్, మహీశ్ తీక్షణ, క్వేనా మఫాకా, ఫజల్‌హక్ ఫారూకీ, జోఫ్రా ఆర్చర్, నంద్రే బర్గర్

## స్పోర్ట్స్

### వన్డే, టీ20 స్క్వాడ్‌లో చిచ్చరపిడుగు.. బ్రూక్ కెప్టెన్సీకి విండీస్ పరీక్ష..!







ఇంగ్లండ్ జట్టు త్వరలోనే వెస్టిండీస్‌తో వన్డే, టీ20 సిరీస్ ఆడనుంది. మే నెలాఖరులో కరిబియన్ పర్యటన నేపథ్యంలో సెలెక్టర్లు మంగళవారం స్క్వాడ్‌ను ప్రకటించారు. హ్యారీ బ్రూక్ కెప్టెన్‌గా వన్డేలకు 16, టీ20లకు 15 మందితో కూడిన బృందం పేర్లను వెల్లడించారు. జోస్ బట్లర్ వారసుడిగా ఈమధ్యే పగ్గాలు అందుకున్న బ్రూక్‌కు ఇదే మొదటి సిరీస్. దాంతో, రెండు ఫార్మాట్లలో జట్టును విజేతగా నిలపాలని బ్రూక్ ఉవ్విళ్లూరుతున్నాడు. ఐపీఎల్ 18వ సీజన్ ముంబై ఇండియన్స్ తరఫున చెలరేగుతున్న విల్ జాక్స్ దాదాపు ఏడాది తర్వాత టీ20లకు ఎంపికయ్యాడు. పేసర్ మాథ్యూ పాట్స్ రెండు సిరీస్‌ల స్క్వాడ్‌లో చోటు దక్కించుకున్నాడు. నిరుడు భారత పర్యటనలో తిప్పేసిన స్పిన్నర్ టామ్ హర్ట్లే రెండేళ్ల తర్వాత సెలెక్టర్ల నుంచి పిలుపు వచ్చింది. లియాం డాసన్, పేసర్ ల్యూక్ వుడ్‌లు కూడా ఏడాది విరామం తర్వాత టీ20 స్క్వాడ్‌కు ఎంపికయ్యారు.

ఇంగ్లండ్ వన్డే స్క్వాడ్ : హ్యారీ బ్రూక్(కెప్టెన్), జాకబ్ బెథెల్, బెన్ డకెట్, జోస్ బట్లర్, జో రూట్, జేమీ స్మిత్, బ్రౌడన్ కార్సే, టామ్ హర్ట్లే, విల్ జాక్స్, సకీబ్ మహమూద్, మాథ్యూ పాట్స్, జేమ్ ఓవర్టన్, జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్సన్, టామ్ బ్యాంటన్, ఆదిల్ రషీద్.

ఇంగ్లండ్ టీ20 స్క్వాడ్ : హ్యారీ బ్రూక్(కెప్టెన్), బెన్ డకెట్, ఫిల్ సాల్ట్, విల్ జాక్స్, జోస్ బట్లర్, రెహాన్ అహ్మద్, టామ్ బ్యాంటన్, జాకబ్ బెథెల్, బ్రౌడన్ కార్సే, లియాం డాసన్, సకీబ్ మహమూద్, మాథ్యూ పాట్స్, జేమీ ఓవర్టన్, ఆదిల్ రషీద్, ల్యూక్ వుడ్.

**మే 29న తొలి వన్డే**

ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడిన 12 మందిని విండీస్‌తో వన్డే సిరీస్‌కు ఎంపిక చేశారు సెలెక్టర్లు. కానీ, పవర్ హిట్టర్ అయిన లివింగ్‌స్టోన్‌పై వేటు పడగా ఫిల్ సాల్ట్ టీ20ల్లో చోటు సాధించాడు. అయితే.. గాయంతో బాధ పడుతున్న సీనియర్ పేసర్ మార్క్ వుడ్‌ను పక్కనపెట్టారు. సిరీస్ విజయానికొస్తే.. మే 29న తొలి వన్డే జరుగనుంది. జూన్ 6న పొట్టి సిరీస్ మొదటి మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు ఆతిథ్య వెస్టిండీస్‌ను ఢీ కొట్టనుంది